ఆదిలాబాద్ - మంచిర్యాల
తెలుగు దినపత్రిక
సూర్య
◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్
శనివారం 17 ఫిబ్రవరి,2024,పేజీలు 9





## అన్ని శాఖల అధికారులు సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ బోర్ కాడే హేమంత్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల సిబ్బంది పూర్తి వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్ కాడే అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది వివరాలను ఆయా శాఖల అధికారులు త్వరగా అందించాలని అన్నారు ఎన్నికలలో భాగంగా ఆదిలాబాద్ లోకసభ ఎన్నికల కొరకు ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను ఎన్ఐసీసీ సిబ్బందికి సమర్పించాలని ఉద్యోగం చేసే ప్రదేశం జిల్లా సొంత నివాస ప్రాంతం ఏపీ కార్డు నంబర్ ఇతర వివరాలతో కూడిన జాబితాను పంపించాలని శాకారవారీగా జిల్లాలో పనిచేసే ప్రతి అధికారి సిబ్బంది వివరాలను పంపించాలని తెలిపారు ఒప్పందపరుగు సేవల సిబ్బంది విమాకులతో పంపించాలని రేపటిలోగా సిబ్బంది పూర్తి వివరాలను ఎన్ఐసి ఇన్చార్జిలు శ్రీనివాస్ శ్రీకాంతులకు అందజేయాలని తెలిపారు అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీర్లు గ్రామీణ ఉపాధి హామీ అధికారులతో సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికలు విధులు పకడ్బంధీగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,16,సూర్య మేజర్ న్యూస్ :**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయ సిబ్బందితో ఎన్నికల విధుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్






ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. గత శాసనసభ ఎన్నికలలో విధులు నిర్వహించిన అనుభవం దృష్ట్యా అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, ఈ.వి.ఎం., పోస్టల్ బ్యాలెట్, వెబ్ కాస్టింగ్ ఇతర వివిధ విభాగాలలో అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందని, విధి నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఐ.టి. సంబంధిత అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ విధులు కేటాయించబడిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ బోర్ కాడే హే మంత్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ నిధులు కేటాయించిన బడిన అధికారులు సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బర్కడే అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి దాసరి వేణులతో కలిసి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ జారి కొరకు విధులు నిర్వహించే తైసిల్దారులు కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తులు స్వీకరించి తాసిల్దారులు సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సిబ్బంది మాత్రమే దరఖాస్తు స్వీకరించాలని హెూం ఓటింగ్ సర్వీస్ ఓటర్లు ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది నుండి వారం 12 ఏ 12 బి 12 డి ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు దరఖాస్తులలో పొందుపరిచిన సమాచారాన్ని ఓటరు జాబితాలో పివి అని మార్పు చేయాలని కౌంటర్ ఫైల్ జాగ్రత్తగా భద్రపరచాలని ప్రతి రోజు పోస్టర్ బ్యాలెట్ కొరకు వచ్చిన దరఖాస్తులను రోజువారీగా వివరాలు రిజిస్టర్లు నమోదు చేయాలని భారత ఎన్నికల సంఘం నిబంధనలను లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు



## జిల్లా అభివృద్ధి దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి




2 లో

# జిల్లా అభివృద్ధి దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా అభివృద్ధి దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతితో కలిసి హాజరయ్యారు. ఈ






సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ధాన్యం, పత్తికి మద్దతు ధర అందించడం జరుగుతుందని, పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీలలో చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. మార్క్ఫెడ్ ద్వారా కూరగాయలు, పూలతోటల పెంపకానికి అవసరమైన ఎరువులను సొసైటీల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని, అంతర పంటల సాగుపై రైతుల కొరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకంలో డి.డి.లు కట్టిన వారికి ప్రభుత్వ పాలసీ ప్రకారం యూనిట్స్ కాని, నగదు కాని ఇవ్వడం జరుగుతుందని, ఉద్యానవన శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో ఆయిల్పామ్ సాగుతో పాటు ఇతర ఉద్యానవన పంటల సాగుపై తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళకువలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు ఐ.ఐ.టి., జె.ఈ.ఈ.లలో ఉత్తమ ప్రతిభ కనబర్చడమే కాకుండా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చడంలో ఉపాధ్యాయులు, శిక్షకుల కృషి అభినందనీయమని అన్నారు. వార్షిక పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందని, పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలకు పేరెంట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. నీటి పారుదల శాఖ ద్వారా జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు క్రింద పూర్తి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో అవసరమైన గన్నీ సంచులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసిన, చేస్తున్న లే అవుట్లపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వివిధ అంశాలపై ప్రజాపరిషత్ సభ్యులు తెలిపిన వివరాలను పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త గ్రామీణ బంద్ విజయవంతం



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం తలపెట్టిన దేశవ్యాప్త బంద్ ప్రశాంతంగా ముగిసింది. భారత్ బంద్ సమ్మెలో భాగంగా మందమర్రి మార్కెట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు, కార్మికులకు, కర్షకులకు, పేదలకు, మోటర్ వెహికల్స్ డ్రైవర్లకు, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలనే డిమాండ్లతో దేశవ్యాప్త గ్రామీణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సహకరించించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలను బడా పెట్టుబడిదారులకు నరేంద్ర మోడీ కట్టబెట్టడాన్ని విరమించుకోవాలని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు వేలం ద్వారా అమ్మకాన్ని నిరసిస్తూ కార్మిక చట్టాలను, రైతు చట్టాలను కాపాడాలని, అనూహ్యంగా పెరుగుతున్న పెట్రో ధరలతో పాటు గత పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచకుండా మత రాజకీయాలతో ఈ దేశాన్ని కలుషితం చేస్తూ కార్మిక ప్రజా కంటక ప్రభుత్వంగా మారిందని నాయకులు విమర్శించారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ పద్ధతులను మార్చుకొని, కార్మిక రైతు చట్టాలను కాపాడాలని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని బొగ్గు బ్లాక్ ల అమ్మకాన్ని విరమించి ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడి భారతదేశ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని లేనియెడల రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కార్మికులు రైతులు ఉద్యోగస్తులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణ ఆటో యూనియన్ మొయ్య రాంబాబు ఆధ్వర్యంలో బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మందమర్రి కార్పొరేట్ చర్చల కమిటీ మెంబర్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఏఐటియుసి సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, బ్రాంచి నాయకులు పెద్దపెల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, ఆంటోనీ దినేష్, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమార్, మస్కా భూమయ్య, కొత్తపల్లి శ్రీను, పిట్ నాయకులు గుమ్మడి సంపత్, రాజేష్ యాదవ్, కన్నం వేణు, నాగేష్ నాయక్, సట్ల కొండయ్య, ప్రేమ్ లాల్, సాదుల సంపత్, శివాజీ శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో కొత్త గనులకు పూర్తి సహకారం. కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి లో కొత్త గనులకు పూర్తి సహకారం ఉంటుందని బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సింగరేణి పనితీరు భేష్ అని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా అన్నారు.సింగరేణి పనితీరుపై హైదరాబాద్లో శుక్రవారం సింగరేణి భవన్లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని, సంస్థ అభివృద్ధి కోసం చేపట్టనున్న గనులకు, పూర్తి సహకారం అందిస్తామని, అన్నారు.ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుండటంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా సంస్థ ఛైర్మన్ ఎండి ఎన్ బలరాం, ఇతర డైరెక్టర్లతో కంపెనీ ప్రగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో సింగరేణి ప్రస్తుత పనితీరు భవిష్యత్తు ప్రణాళికలపై ఛైర్మన్ ఎన్ బలరాం వివరించారు. సింగరేణి ప్రాంతంలోని మూడు బొగ్గు బ్లాకుల కేటాయింపు పద్ధతిలో సింగరేణి సంస్థకే కేటాయించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే రానున్న కాలంలో చేపట్టనున్న కొత్త గనులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడాలన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ శాఖ కార్యదర్శి స్పందిస్తూ నిబంధనలకు లోబడి సింగరేణికి మేలు కలిగే విధంగా తగిన సహకారాన్ని అందిస్తామని సింగరేణి భవిష్యత్తుకు ఎటువంటి ఇబ్బందీ ఉండదని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సోలార్, థర్మల్ ప్రాజెక్టుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సోలార్ రంగంలో చేపట్టే ప్రాజెక్టులపై కూలంకశంగా తెలుసుకున్నారు. సింగరేణి చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలైన థర్మల్, సోలార్, జియో థర్మల్, ఓబీ నుంచి ఇసుక ఉత్పత్తి, కమర్షియల్ ఇసుక తయారీ తదితర ప్రాజెక్టులపై అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేందర్ బ్రార్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్), జి వెంకటేశ్వర్ రెడ్డి ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్), జె.ఆల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 17 ఫిబ్రవరి , 2024

# పదవి పోయిన సామాజిక సేవ మాత్రం మరువను





...మాజీ సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్

**తలమడుగు,ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్**

నా కన్న తల్లిదండ్రులను నేను పెరిగిన ఈ గ్రామాన్ని ఎప్పటికీ మర్చిపోను అని లచ్చంపూర్ మాజీ సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ అన్నారు. తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో రాజేశ్వర్ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది ప్రభుత్వ అధికారులకు పంచాయతీ ఇబ్బందికి ఐదు సంవత్సరాలు సర్పంచుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈరోజు ఆత్మీయ సన్మాహన కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్కరిని శాలువలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. %టా%ముందుగా సర్పంచ్లు కన్నతల్లికి శాలువాతో సత్కరించి అనంతం అందరికీ అనుమానించడం జరిగింది. సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ మాట్లాడుతూ నా కంఠంలో ప్రాణం ఉన్నంతకాలం ఈ గ్రామానికి సేవలు అందిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. సర్పంచ్ గా ఉన్నప్పుడు రాత్రి పగలు ఎక్కడ కష్టం ఉంటే అక్కడికి వెళ్లి నా వంతుగా నేను కృషి చేశానని ఈ కృషికి ముఖ్యంగా నా కుటుంబ సభ్యుల సహకారమే అని అన్నారు. నా ఈ ఐదు సంవత్సరాల గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కళ్ళ సహాయ సహకారాలు ఉన్నాయని మిమ్మల్ని ఎప్పటికీ నా కుటుంబ సభ్యులు చూసుకుంటానని అన్నారు. చాలా గ్రామపంచాయతీలో వర్కర్లకు నెలనెల జీతాలు వేసేవారు కాదు కానీ మా గ్రామ పంచాయతీలో ప్రతి నెల జీతాలు వేసి వాళ్లకు సమస్య రాకుండా చూసుకుందాం అన్నారు. మూడు గ్రామాలకు ఒకే సర్పంచ్ ఉన్నప్పుడు మన గ్రామం ఎలాంటి అభివృద్ధి చెందలేదు కానీ ఈ ఐదేళ్లలో గ్రామం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని ఇదంతా అభివృద్ధి సాధ్యమైందంటే మీ అందరి సహకారంతోనని మరో మారు గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉద్యోగులు గ్రామస్తుల కలిసి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దిన మాజీ సర్పంచ్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మహేష్, ఉప సర్పంచ్ సంగీత, సెక్రెటరీ వంశీ, ఏఈఓ కీర్తి బ్యాంకు మేనేజర్ రాజు, ఫారెస్ట్ ఎస్ఓ అహ్మద్, ఎఫ్బిఓ రాధిక, టివి స్వామి అపర్ణ, జేఎల్ఎం గోవర్ధన్, హెచ్ఎం నవీన్ యాదవ్, వెటర్నరీ డాక్టర్ సౌమ్య, అంగన్వాడి టీచర్ స్వరూప, బిఎల్వో సుమలత, వివోఏ అంజన్న, ఏఎన్ఎం వెంకటమ్మ సిబ్బంది దశరథ్ కిరణ్ గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడదాం




**తలమడుగు,ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలమడుగు మండలంలో ఒక రోజు విధులు బహిష్కరణ చేసి సమ్మె చేయడం జరిగింది. ఐసీడీఎస్, మధ్యాహ్నం భోజన పథకం , ఐకేపీ, ఆశా గ్రామ పంచాయితీ తదితర కార్మికులకు ఉద్యోగాలు భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు ఈ కార్యమానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి రిటర్డై మెంట్ బెంపిట్ కల్పించాలని చిన్నన్న పేర్కొన్నారు.అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు, గ్రామపంచాయి, ఐకేపీ వీఓఏలతో పాటు కార్మిక వర్గానికి మేలుజరుగలని లింగాల చిన్నన్న అన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని యెడల ఆందోళన పోరాటాలు చేపడుతామని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు.రాబోయే లోక్ సభ ఎన్నికలకన్నా ముందే సమస్యకను పరిష్కారం చేయాలి లేని పక్షంలో కార్మిక వర్గం ఈ బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కార్యదర్శిలు అనుసాయా, కళావతి శోభ, సరూప, రమణ లలిత, వినోద్, అశ్విని రాధా, లక్ష్మి, మినా, భాగ్యమ్మ, కొత్మ, సంగీత, ఉమాదేవి తదితరులు పల్గిన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి నీకు పాడే కట్టే రోజులు దగ్గర పడ్డాయి

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డా. చంద్రమోహాన్ గౌడ్ ఉదారి



**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి వెంటనే పొన్నంకు మరియు బీసీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని జాతీయ బీసీ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అందరూ కలిసి కౌశిక్ రెడ్డి తాట తీసే రోజులు దగ్గర పడ్డాయి గతం లో బీసీ బిడ్డలయిన ఈటెల రాజేందర్ పైన,తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ పైన బలుపుతో అనుచిత వ్యాఖ్యలు చేస్తే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపిందని, అతని దిష్టి బొమ్మలు తగలబెట్టిన,కౌశిక్ రెడ్డికి పాడే కట్టి నిరసనలు తెలిపిన అతనికి ఇంకా బుద్ధి రాలేద. ఒక రాష్ట్ర మంత్రి,తెలంగాణ ఉద్యమకారుడు,సర్దార్ పాపన్న వారసుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని నీవు మగాడివైతే,నీ తాట తీస్తా అని అసభ్యకరంగా బలుపు మాటలతో దూషిస్తుంటే,పక్కన ఇంకో శాసన సభ్యుడు సైగలు చేస్తుంటే మితిమీరి వాగుతున్నాడని,బిడ్డ కౌశిక్ రెడ్డి నీకు రోజులు దగ్గర పడ్డాయి పొన్నం ప్రభాకర్ గౌడ్ దాకా ఎందుకు ముందు నీవెంత మొగాడివి చెప్పు మేము చూస్తాము ఎక్కడికి రమ్మంటావో చెప్పు బిడ్డను ,భార్యను అడ్డం పెట్టుకుని చస్తాం కుటుంబం మొత్తం అని ప్రజలను మభ్యపెట్టి గెలిచిన న సన్యాసివి, ఎన్నికల్లో గెలిచిన రోజే పోలీస్ కమిషనర్ చేతులో దెబ్బలు తిన్న సన్యాసివి తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రపాలకులకు అమ్ముడుపోయి ఉద్యమకారులమీద దాడిచేసిన ఉద్యమ ద్రోహివి నీవా పొన్నం ప్రభాకర్ పైన మాట్లాడేది కబర్దార్ మిస్టర్ పాడి కౌశిక్ రెడ్డి కాస్త నోరు అదుపులో పెట్టుకో లేకపోతే బీసీ సంఘాలు,గౌడ సంఘాలు పిలుపునిస్తే ఇంటి నుండి అడుగు బయట కూడా పెట్టలేవు అని హెచ్చరించారు.

# నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు, టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీష్ ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో టీఎన్జీవోస్ యూనియన్ మంచిర్యాల జిల్లా శాఖ నేతృత్వంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన ప్రదర్శనలో సిపిఎస్ రద్దు చేసి,ఓపిఎస్ ను పునరుద్ధరణ చేయాలని,ఆదాయ పన్ను పరిమితి 10 లక్షల వరకు పెంచాలని,కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని,కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి కేంద్ర ప్రభుత్వ విధానాలను సవరించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్,అసోషియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు,కోశాధికారి సతీష్ కుమార్,టీఎన్జీవోస్ యూనియన్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ సిసిసిలోని ముక్కిడి పోచమ్మ గుడి దగ్గర సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యజమాన్యం నిర్వహించే సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు, శుక్రవారం ఉదయం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి పరిశీలించి, మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర తేదీ ఈనెల 21 నుండి 24 వరకు శ్రీరాంపూర్ ఏరియాలోని సీసీసి లో ముక్కిడి పోచమ్మ గుడి దగ్గర అత్యంత వైభవంగా నిర్వహించడానికి భక్తులకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు. భక్తులందరి సౌకర్యార్థం వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని వైద్య సిబ్బంది రెస్క్యూ సిబ్బంది జాతర జరుగు రోజులలో ఇక్కడే ఉండి భక్తులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రతి ఉద్యోగి పరిసర ప్రాంత ప్రజల వారి వారి కుటుంబ సభ్యులతో ముక్కిడి పోచమ్మ గుడి దగ్గర గల సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కె రఘుకుమార్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఏరియా వర్క్ షాప్ ఎస్ ఇ లు మల్లయ్య, సతీష్ చక్రవర్తి, సీనియర్ పిఓ కాంతారావు, ఆలయ పూజారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 17 ఫిబ్రవరి , 2024

## బెల్లంపల్లి ఐటీడీఏ ఉద్యాన నర్సరీ ను పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తా

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలోని ఐటీడీఏ ఉద్యాన నర్సరీ (రోజ్ గార్డెన్)ను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పి ఓ) కుష్బూ గుప్తా, ఐఏఎస్ పరిశీలించారు. బాధ్యతలు చెప్పటిన తర్వాత మొదటి సారి రావడంతో ప్రాజెక్ట్ ఉద్యాన



అధికారి (పి హెచ్ ఓ) గుడిమళ్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది అధికారికి వారు అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు.నర్సరీలో తయారు చేస్తున్న మామిడి, మల్లె, మునగ మరియు ఇతర అలంకరణ మొక్కలను పరిశీలించారు. సాగులో ఉన్న మామిడి, సపోట తోటలను పరిశీలించి వాటి నుండి మెరుగైన ఆదాయం రావటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను పి హెచ్ ఓ సందీప్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. తోటలో సాగు చేస్తున్న టొమాటో మరియు వంగ పంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తర్వాత అదే నర్సరీలో సిర్పూర్ కాగజ్నగర్ పేపర్ మిల్ వారి ఆధ్వర్యంలో నాటిన జామాయిల్, సర్వి (క్యాజురైన) పంటలను పరిశీలించి రాబోయే వేసవి కాలంలో మొక్కలను కాపాడటానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ఐటీడీఏ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. ఐటీడీఏ ప్రాంత అభివృద్ధి కోసం, గిరిజన రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చటానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్, ఉద్యాన అధికారి సుధీర్ కుమార్, బెల్లంపల్లి నర్సరీ టెక్నికల్ అసిస్టెంట్ పూజా, సిర్పూర్ పేపర్ మిల్లు అసిస్టెంట్ మేనేజర్ దేవ రాజ్, సిబ్బంది రాజమల్లు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త గ్రామీణ బంద్ విజయవంతం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

దేశవ్యాప్త గ్రామీణ బంద్ లో భాగంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏ ఐ టి యు సి, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సిసిసి కార్నర్ లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించడం, విధులు బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఈరోజు దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, సమ్మె చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం బొగ్గు రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా పెట్టుబడిదారులకు ఆదానీ, అంబానీలకు కట్టబెట్టుతుందని అని అన్నారు. అలాగే రైతులు నల్ల చట్టాలను తీసుకువస్తుందని 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కార్మికులను అణిచివేయాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన విమానయానం రైల్వే ఎల్ఐసి లాంటి సంస్థలను ప్రైవేటీపరం చేస్తుందని కార్మికులను పనిచేసే యంత్రాలుగా పరిగణిస్తూ 12 గంటల పని దినాన్ని అమలు చేయుటకు ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరు కొమురయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు, కారుకూరి నగేష్, ఫిట్ కార్యదర్శులు మోతే లచ్చన్న, గునిగంటి నర్సింగా రావు, ఏరియా కార్యదర్శి మారేపల్లి సారయ్య, బద్రి బుచ్చయ్య, సిహెచ్ నవీన్ రెడ్డి, దొడ్డిపట్ల రవీందర్, ఆళ్ల లచ్చిరెడ్డి,మొగిలి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ పి త్రీ గనిలో నిరసన

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా, దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ కు ఐ ఎన్ టి యు సి, దూరంగా ఉండి, కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఐఎన్టీయూసీ జనరల్ జనక్ ప్రసాద్, ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు పిలుపు మేరకు గురువారం ఉదయం ఎస్ ఆర్ పి త్రీ గనిలో ఫిట్ సెక్రటరీ పేట్టం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ పి త్రీ గని పై ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్మికులతో కలిసి, కేంద్ర ప్రభుత్వంపై నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేయడం జరిగినది. అందరూ కూడా విధులకు హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెక్కల గోపాల్ రెడ్డి, సాంబయ్య, సాంబయ్య, వేణుగోపాల్, వేణుగోపాల్ వన్ దీప్, మిగతా కార్మికులు పాల్గొనడం జరిగింది.



## వాలీబాల్ పోటీలు ప్రారంభం

**చింతలమానేపల్లి,ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

చింతలమానేపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా వాలీబాల్ పోటీలను వాలీబాల్ టీం యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తాసిల్దార్ నాగరాజు గౌడ్ మండల ఎంపీపీ డుబ్బుల నానయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువతకు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు నాజీమ్ హుస్సేన్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు డుబ్బుల వెంకన్న సహకార సంఘం మండల ఉపాధ్యక్షులు టొంబ్రే మారుతి మాజీ రైతు బంధు అధ్యక్షులు భీంకరి నారాయణ మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్ నాయకులు టొంబ్రే సురేష్ ఉప సర్పంచ్ మహేష్ జగదీష్ తివారి పూంజరి శ్రీమన్నారాయణ పాతె సత్తయ్య టొంబ్రే శ్రీనివాస్ పుంజారి సాయి గాట్ల శంకర్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్ :**

కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సభ్యులు సురేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను



అవలంభిస్తున్న తీరును నిరసిస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మండలంలోని గోండు గూడలో సిఐటియు కార్మికలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ కరణ విధానాలను అనుసరించి విపరీతంగా నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య పేద మధ్య తరగతి ప్రజల నడ్డివిరిచిందాన్ని పేర్కొన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు గిట్టుబాటు ధరలు పెంచుతామని మోసం చేసిందని తెలిపారు. గ్రామీణ కూలీల ఉపాధి హామీ పథకంలో సైతం కోతలు విధించిందన్ని స్పష్టం చేశారు.రోజుకు కనీసం 600 కూలి తో పాటు 200రోజుల పని దినాలను కల్పించాలని డిమాండ్ చేశారు.దేశ వ్యాప్తంగా పని చేస్తున్న కార్మికులను కనీసం 26000 రూపాయల వేతనం 10000 పెన్షన్ అందరికీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు మద్దతు తెలిపారు.కార్యక్రమంలో సుభద్ర ,కృష్ణ వర్ణ నాగు బాయి,కమల బాయి మాడవి ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ లో పిచ్చికుక్కల స్వైరవిహారం



కాగజ్ నగర్ టౌన్,ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్: కాగజ్‌నగర్ పట్టణంలో గత కొద్ది రోజులుగా పిచ్చికుక్కలు స్వైర విహారం ఎత్తుతున్నాయి. పలు వార్డుల్లో పలువురు వృద్ధులను చిన్న పిల్లలపై సైతం దాడులు చేస్తున్నాయి. శుక్రవారం పట్టణంలోని రెండవ వార్డ్ లో ముగ్గురిపై పిచ్చికుక్కలు దాడి చేయడంతో కాళ్లపై చేతులపై తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిమిత్తం తరలించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పలు వార్డుల్లో కుక్కలు దాడులు చేయకుండా నివారించే ప్రయత్నాలు చేయాలని ప్రజలు వాపోతున్నారు. బాలాజీ నగర్, ఆదర్శనగర్,ద్వారకా నగర్, సిరిసిల్క్ ఏరియాలో చిన్న పిల్లలు రోడ్లపై తిరగాలంటే భయాందోళనకు గురవుతున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని దీనిపై తక్షణమే స్పందించాలని ప్రజలు వాపోతున్నారు.

# సీసీ రోడ్డు పనుల ప్రారంభం

నేరడిగొండ ,ఫిబ్రవరి 16,సూర్యమేజర్ న్యూస్

సీసీ రోడ్డు కొరకు భూమి పూజ చేసిన అదే గజేందర్. మండలం లోని కుమారి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి ఎస్సీ కాలనీ వరకు 05 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అదే గజేందర్ భూమి పూజ చేశారు.అనంతరం అదే గజేందర్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. అనంతరం అదే గజేందర్ ను గ్రామస్తులు శాల్వాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల అధ్యక్షులు అదే వసంతరావు,బ్లాక్ అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి నాయకులు భీం రాజ్ గౌడ్, నారాయణ గౌడ్. శ్రీధర్ సంతోష్, బ్రహ్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



# అక్కకొండ బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలు పంపిణీ

కడెం,ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్

కడెం మండల కేంద్రంలోని అక్క కొండ ఆలయ బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు




శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ సుజాత, ఖానాపూర్ సిఐ మోహన్ , కడెం ఎస్సై కొసన రాజులకు , వైద్య అధికారులకు ఆహ్వాన పత్రికలు అందించి ఉత్సవాలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కొండాడి జగ్గారావు ఆలయ అధ్యక్షుడు బుర్ర రాజా రమేష్ గౌడ్ ,ఉపాధ్యక్షుడు తోడిసెట్టి లక్ష్మీ రాజాం, కోశాధికారి మండపెల్లి రాములు, ప్రధాన కార్యదర్శి దాడిసెట్టి శ్రీనివాస్, రాపర్తి పెద్ద లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కి వినతి పత్రం

**-హైదరాబాదులో మాల భవన్ ఏర్పాటు చేయాలి**

**-ఏబీసీడీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం**

**-మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డా పసుల రాంమూర్తి, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్**

బెల్లంపల్లి, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:



హైదరాబాద్ లోని బెల్లంపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామిని కలిసి మాల మహానాడు ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపవద్దని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి, రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్‌లు కోరారు.బీజేపీ ప్రభుత్వం దళితులను చిల్చడానికి కుట్ర చేస్తోంది అన్నారు. ఏడుగురు జడ్జి లచే కమిటీ వేసి సుప్రీం కోర్టులో వాదనలు విన్నారన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాదిగలు బీజేపీకి మద్దతు ఇచ్చిన సంగతి మీకు తెలిసిందే అన్నారు. మాలలు మాత్రం కాంగ్రెస్ పార్టీని మద్దతు చెప్పి గెలిపివ్వడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం ధరణి పథకాన్ని తీసుకవచ్చి దళితుల పొట్టకొట్టారారని మండిపడ్డారు లక్షలాది ఎకరాల భూమి తిరిగి దళితులకు ఇప్పించాలని కోరారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని పార్టీ కోసం కష్ట పడ్డ మాలలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వి ఆర్ ఓ, వి ఆర్ ఏ లను తిరిగి వారి స్థానాల్లో వారికి పోస్టులు ఇవ్వాలని కోరారు హైదరాబాద్ కేంద్రంగా మాల భవాన్ నిర్మించాలని కోరారు. రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద స్థాయిలో ఉద్యమాలు చేపడతామని రాష్ట్రంలో ఉన్నటువంటి మాల బిడ్డలు మేధావులు కర్షక కార్మిక మన మాలకుల బాంధవులందరూ కలిసి ఉద్యమాలకు సిద్ధం కావాలని లేకపోతే రాబోవు రోజుల్లో మాలలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని మతతత్వ పార్టీ అయిన బిజెపి కొంతమందికి డబ్బులు ఇచ్చి పదవుల ఆశలు చూపించి దళితుల మధ్యలో చీలిక తీసుకువచ్చి ఒక వర్గాన్ని ఓట్ల శాతం పెంచుకోవడానికి ఒక జాతిని పెంచి పోషిస్తూ మాల జాతి ఉనికిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న మతతత్వ పార్టీ బీజేపీ మత్తులో ఉన్న మాదిగ నేతల తలదించే విధంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముత్యమాల పుల్లయ్య, జాతీయ కార్యదర్శి కాసార్ల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సొగల కిష్టయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ పీడీకి ఘన వీడ్కోలు

ఆసిఫాబాద్ ప్రతినిధి 16 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్

జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ అదనపు పి డి శ్రీనివాస్ కి సిబ్బంది గణ విడ్కోల్ పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియలో భాగంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ అధునపు పిడి శ్రీనివాస్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లిన సందర్భంగా శు క్రవారం జిల్లా కేంద్రం లోని మండల సమైక్య కార్యాలయంలో సాలువతో సన్మానించి సిబ్బంది అదనపు పీడికి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ జిల్లాలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని ఎందరి అధికారులు వచ్చిన పోయినప్పటికీ ఈయన మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అంతేకాకుండా వేరే జిల్లాకు బదిలీ కావడం బాధాకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు, ఏటీఎంలో, మండల సమైక్య ఒబిలు తదితరులు పాల్గొన్నారు.



# అతాగునీటి సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:

అసెంబ్లీ సమావేశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం త్రాగడానికి స్వచ్ఛమైన గోదావరి నీరు కూడా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందించలేక పోయిందని, అలాగే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కమిషన్ల కోసమే నిర్మించారని,ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ విధమైన చికిత్సకు సంబంధించిన పరికరాలు కానీ, డాక్టర్లు గాని ,స్టాఫ్ గాని లేరని,బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో ఏ గ్రామానికి వెళ్లిన వార్డుకు వెళ్లిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలువలు, రోడ్లు కానీ ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదు అని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది.నాడు 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో నేటి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మంత్రిగా ఉన్న సమయంలో బెల్లంపల్లి నియోజకవర్గానికి ముల్కాల నుండి



గోదావరి నీరు సప్లై చేపించడం జరిగింది. నేడు మళ్ళీ అదే ముల్కల నుండి స్వచ్ఛమైన గోదావరి నీరు బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఈరోజు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు వెనుకబడిన బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధిని, రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా అభివృద్ధి పరచి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటా అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన ఆర్ఎస్పీ

**కాగజ్ నగర్ ,ఫిబ్రవరి 16 మేజర్ సూర్య న్యూస్**

యువత చదువుతో పాటు క్రికెట్‌లో రాణించి పతకాలు సాధించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.కాగజ్ నగర్ పట్టణంలోని గాంధీ నగర్ మైదానంలో అండర్ ఆర్మ్ క్రికెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమని అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలో క్రీడా మైదానాలు లేక యువత క్రీడల్లో రాణించడం లేదన్నారు. క్రికెట్ టోర్నీలో విజేతలుగా నిలిచిన గాంధీ నగర్ జట్టుకు రూ.30,000 నగదు మొదటి బహుమతిగా, ప్రభు ఎలెవన్ జట్టు ద్వితీయ బహుమతిగా రూ.15,000 నగదు అందజేశారు.గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుర్గం ప్రవీణ్,నాయకులు ముస్తఫీజ్, జాడి శ్యామ్ రావు, నక్క మనోహర్,కషపాక రాజు, బైరం నరేష్ సింగారావు వంశీ తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు చేపల పెంపకంపై ఉచితంగ శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

**కడెం,ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**


చేపల పెంపకం,వలల తయారీ,చేపల పచ్చడి,చేపల నూనె తయారీ,చేప వ్యర్థాలతో ఎరువులు తయారు మొదలైన వాటిపై మహిళలకు అందించే ఉచిత చిక్షనను సద్వినియోగం చేసుకోవాలని ఈడిఐఐ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ సూచించారు. శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆక్సెంచర్ ఇంటర్ పినర్షిప్ డెవలప్ మెంట్ ఇన్ స్ట్యుట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మహిళలకు చేపల పెంపకం తదితర వాటిపై ఉచితంగ ట్రైనింగ్ శిక్షణ తరగతులను కడెం తాసిల్దార్ సుజాత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ఈరోజు నుండి 26 రోజులపాటు ఇదే రైతు వేదిక భవనంలో ఉంటుందన్నారు. మహిళ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో శిక్షణ పొందిన మహిళలకు ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిఐఐ మాస్టర్ ట్రైనర్ దేవేందర్ నాయక్, ఏపిఓ జయదేవ్,ఏఎస్సై దేవ్,, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా ధర్నా,రాస్తారోకో

**కడెం ,ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

దేశవ్యాప్త కార్మికుల,కర్షకుల సమ్మె,భారత్ బంద్లో భాగంగ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి ప్రధాన రహదారిపై,కడెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రజాసంఘాలు,రైతు సంఘాలు,సిఐటియు,ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగ ధర్నా,రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులు,కార్మికుల పక్షాన ఉండాలని రద్దు చేసిన అన్ని కోడ్లను వెంటనే తీసుకువచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.. ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల ప్రజా సంఘాలు,రైతు సంఘాలు,కార్మిక సంఘాలు,అంగన్వాడీలు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలోజాతీయ రోడ్డు భద్రత మహోత్సవం

**గుడిహత్నూర్, ఫిబ్రవరి 16 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం భాగంగా ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం లో భాగంగాముఖ్య అతిథిగా ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ కళాకారులు వారి పాటలతో నియమ నిబంధనల గురించి విద్యార్థులకు తెలియజేశారు ఎస్సై వ రా ట్లా డ ం త రా తల్లిదండ్రులు బయటకు వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి ఆర్సి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి రాంగ్ రూట్ ర్యా ఉంటేష్ డ్రైవింగ్ త్రిబుల్ డ్రైవింగ్ మైనర్లకు వాహనాలు ఇచ్చినచో తల్లిదండ్రులతోపాటు యజమానులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని18 సంవత్సరాలు న నిండని వారు వాహనాలను నడపరాదని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే శివాజీ ఉపాధ్యాయులు కళాకారులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.




## బి.సిలు అందరు కలిసి బి.జె.పి ని గెలిపించాలి

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఓబిసి నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడిన గంధముల ఆనంద్ గౌడ్ ని శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు గొర్ల రాజు యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించారు. గొర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎలక్షన్లో బీసీ లందరూ ఏకతాటిగా బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి అన్ని ఎంపీ స్థానలలో బిజెపి అభ్యర్థులను గెలిపించే బాధ్యత బీసీలందరిది అన్నారు.ఇందులో ఓ బి సి మోర్చాలి ముందుండి నడిపిస్తాయని అలాగే ప్రధాని బీసీలకు చేస్తున్న సంక్షేమ పథకాలని అందరికీ చేరే విధంగా వాటి గురించి వివరించి ప్రజల్లో అవగాహన కలిగే విధంగా ఓబీసీ మోర్చా పనిచేస్తున్నాయని తెలియజేశారు.



## కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోవాలి

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో బీఆర్ఎస్, బిజెపి నాయకులు మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో భాగంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడాన్ని జీర్ణించుకోలేక. తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి మహిళ ఉచితంగా బస్సులో ప్రయాణం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ నా య ు క ు ల ు ఓర్వలేకపోతున్నారని,మండల కేంద్రంలో కొందరు చిల్లర నాయకులు కలిసి ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి వారితో కాంగ్రెస్ పార్టీ పైన బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జునుగరి శేఖర్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం మేడిగడ్డ పగుళ్లను చూసేందుకు వెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ పైన బురదజల్లే కార్యక్రమాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బొరుకుట్టి వెంకన్న, నాయకులు ప్రవీణ్ లోడిల్లి, రాపల్లి రామయ్య, పులాజి రాజు, తపన్ మండల్, తిరుపతి, అంకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

చింతలమానపల్లి మండల కేంద్రంలోనీ చత్రపతి శివాజీ చౌరస్తాలో శుక్రవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ దస్తగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం వల్ల గిరాకీలు లేక ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఆటో యూనియన్ సభ్యులకు టిఆర్ఎస్ బిజెపి నాయకులు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు , బిజెపి టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ పనులను పరిశీలించిన జీఎం

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్.**



ఫిబ్రవరి 19న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ తెలియజేశారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబోవు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను జీఎం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్లో జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సలహాలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఈఅండ్ఎం నాగరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ డీజీఎం శ్రీనివాసులు, ఏరియా వర్క్ షాప్ ఎస్ఇ అండ్ ఎం. నాగరాజు నాయక్, ఎమ్.వి.టి.సి మేనేజర్ శంకర్, సిమ్టార్స్ ఎస్ఓ ఎం విజయ్ కుమార్, సివిల్ ఎస్. ఈ జయప్రకాష్, అధికారులు పాల్గొన్నారు.

## కల్వరీ చర్చి ప్రవీణ్ ఫౌండేషన్ కు రక్తదాత అవార్డు
### - రక్తదాన శిబిరాల నిర్వహణపై విశిష్ట పురస్కారం



**కాసిపేట, ఫిబ్రవరి 16 సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి, సోమగూడెం రహదారి మధ్యలోని కల్వరీ చర్చి ప్రవీణ్ ఫౌండేషన్ విశిష్ట రక్తదాన అవార్డు అందుకున్నారు. శుక్రవారం మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బదావత్ సంతోష్ చేతుల మీదుగా కల్వరీ చర్చి ప్రవీణ్ ఫౌండేషన్ తరుపున వారి ప్రతినిధులు శ్రీనివాస్, శ్యామ్యూల్ అవార్డును, పత్రాన్ని అందుకున్నారు. ప్రాణాలను నిలిపే రక్తదానానికి మించిన దానం లేదని భావించి, రక్తదానం చేయండి, జీవితాన్ని కాపాడండి అనే నినాదాన్ని నరనరాన జీర్ణించుకొని వాళ్ళు రక్తదానం చేయడమే కాకుండా అందరికీ అవగాహన కల్పిస్తూ 2015 నుంచి రక్తదాన శిబిరాలు పెట్టి రెడ్ క్రాస్ సొసైటీ, తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తాన్ని అందిస్తూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న కల్వరీ చర్చి పాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారూన్ లకు వారు చేస్తున్న విశిష్ట రక్తదాన స్వచ్ఛంద సేవకు రెడ్ క్రాస్ సొసైటీ తరుపున ప్రవీణ్ ఫౌండేషన్ కు ప్రకటించిన బ్లడ్ డోనర్ మోటివేటర్ మెరిట్ సర్టిఫికెట్, స్వచ్ఛంద సేవా అవార్డును ప్రకటించి కలెక్టర్ చేతుల మీదుగా అందించారు.

## అడవి వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

**పెంబి, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**
అడవి సంపదను, వన్య ప్రాణులను కాపాడటం అందరి బాధ్యత అని పెంబి రేంజ్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రతాప్ నాయక్ అన్నారు. శుక్రవారం పెంబి మండలంలోని ఇటిక్యాల తండా గ్రామంలో అటవీ, వన్య ప్రాణుల సంరక్షణ, అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రతాప్ నాయక్ మాట్లాడుతూ ఎవరైనా అడవిలోకి వెళ్లి చెట్లు నరికితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ,వన్య ప్రాణులను వేటడటం, అడవిలో నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ కింగ్ ఫిషర్,రవీందర్, బీట్ అధికారులు సంతోష్, ఉదయ్ కుమార్, శివ, మనోహర్ తదితరులు ఉన్నారు.



# భీమా చెక్కు అందజేత

**కౌటాల ఫిబ్రవరి 16 సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద 436 రూపాయలు కట్టి అనారోగ్య కారణాల వలన మరణం పొలైన శ్రీమతి తాళ్లపల్లి



లలితా బాయి యొక్క భర్త కారు కి రెండు లక్షల రూపాయల బీమా పరిహారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు, కౌటాల శాఖ మేనేజర్ నరసింహస్వామి శుక్రవారం అందజేశారు. కౌటాల శాఖ యందు ఖాతాలు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు ఇటువంటి బీమాను చేసుకోవడం వలన దురదృష్టవశాత్తు మరణం సంభవించిన యెడల వారికి బీమా సౌకర్యం ఉంటుందని అందరూ తప్పకుండా బీమా చేసుకోవాలని ఆయన తెలియజేశారు. బ్యాంకు ద్వారా అందించబడే వివిధ ఇన్సూరెన్స్ పొదుపు పథకాలను అందరూ వినియోగించుకొని తద్వారా లభించే సౌకర్యాలను పొందగలరని, తమ తమ కష్టార్జితాలైన సొమ్మును ప్రైవేటు వ్యక్తుల దగ్గర కాకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల శాఖలో పొదుపు చేసుకోవడం వలన సక్రమమైన వడ్డీని అందివ్వడం జరుగుతుందని మేనేజర్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌటాల శాఖ క్షేత్రాధికారి మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్ గోపీ మహిళా సంఘాల ప్రతినిధులైన సిసి కుసుమ, సి ఏ రవి, బ్యాంకు మిత్ర నీరజ ఇంకా బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఏ అర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన కరాటే స్టూడెంట్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**
రామకృష్ణపూర్ అల్లూరి సీతారామరాజు నగర్ కు చెందిన మొహమ్మద్ గౌస్ కూతురు మొహమ్మద్ రహీమున్నీసా స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో పదవ తరగతి చదివి ఇంటర్ ప్రతిభ జూనియర్ కాలేజీలో పూర్తి చేసుకుంది,



2015 నుండి కరాటేలో శిక్షణ స్థానిక కరాటే మస్టర్ జూల శ్రీనివాస్ వద్ద అభ్యసించింది, ఈ సందర్భంగా మస్టర్ జూల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన స్టూడెంట్ రహీమున్నీస ఏ.ఆర్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ చిరు సన్మానం చేశారు, ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికీ చదువు తో పాటు ఆత్మ రక్షణ కొరకు కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం వలన ఆరోగ్యాన్ని మెరుగు పడుతుంది అంతేకాకుండా కాన్ఫిడెంట్ లెవెల్స్ కూడా పెరుగుతాయి, వారిపైన వారికే ఒక నమ్మకం ధైర్యం పెరుగుతుంది, నిత్యం గ్రౌండ్ అలవాటు ఉన్నవారు మొబైల్ టీ.వి వంటి వాటికి దూరంగా ఉంటారు, ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పిలుమల్ల గట్టయ్య, కానిస్టేబుల్ రాజేందర్, తల్లి తండ్రులు కరాటే స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన పి చంద్రకుమార్



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**
పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో నూతన ఎస్ఐ గా పి. చంద్రకుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకాలం ఇక్కడ ఎస్ఐ గా విధులు నిర్వహించిన లక్ష్మణ్ వీఆర్ రామగుండం పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడంలో ఆయన స్థానంలో ఇంతకాలం మందమర్రిలో ఎస్ ఐగా విధులు నిర్వహించిన పి చంద్రశేఖర్ బదిలీపై వచ్చి పూర్తి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ కి లక్షెట్టిపేట, స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## క్లాక్ టవర్ నిర్మాణ పనులు పునరుద్ధరించాలి

**నిర్మల్ ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**
మౌలానా ఆజాద్ స్మారక క్లాక్ టవర్ నిర్మాణ పనులను పునరుద్ధరించాలని గురువారం కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోఅదనపు కలెక్టర్ హైమద్ కు వినతి పత్రం అందజేశారు. దీనికి అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు చేపడతామని ఇచ్చారు. ఇందులో అధ్యక్షులుమహమ్మద్, ఉస్మాన్ ఉపాధ్యక్షులు తదితరులు ఉన్నారు.



# జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డితో కలిసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వ సభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. జిల్లాలో రక్తదాన శిబిరాలతో పాటు వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సంబంధిత కార్యక్రమాలతో పాటు అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు ఇతర అనేక కార్యక్రమాల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో ఇదే విధంగా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం అన్ని దానాల కంటే గొప్పదని, రక్తం దానం చేయడం ద్వారా అత్యవసర స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చని, ఈ అంశంపై విస్తృత ప్రచారం చేయడం ద్వారా ఆరోగ్యవంతులైన వ్యక్తుల నుండి రక్తాన్ని సేకరించి మరింత మందికి సహాయం చేయవచ్చని, పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ కొరకు అవసరమైన నిధులను సమకూర్చడం జరుగుతుందని, సొసైటీ ఎన్నికల సమయంలో సజావుగా సాగేందుకు అవసరమైన పోలీసు బందోబస్తు అందించడం జరుగుతుందని తెలిపారు. సొసైటీకి సంబంధించి ప్రతిపాదించిన బడ్జెట్ను ఆమోదించడం జరిగిందని, వివిధ సేవల నిమిత్తం ప్రణాళికబద్ధంగా ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా అవార్డులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి, సొసైటీ ఎన్నికల అధికారి, రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణ సభ్యులు జె.నర్సయ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, శాశ్వత సభ్యులు, సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధారి మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలో ఈ నెల 23, 24, 25లో జరుగనున్న గాంధారి మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ భవన ఆవరణలో ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన గాంధారి మైసమ్మ జాతర కరపత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ఆదివాసీ నాయకపోడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేసినేని రాజయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ నాయకపోడ్ ఆరాధ్య దైవమైన గాంధారి మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సదుపాయాలు కల్పించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, గాంధారిఖిల్లా ఆలయ కమిటీ వైస్ చైర్మన్ రమేష్, సభ్యులు రాజశేఖర్, సంఘం నాయకులు గంజి రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారికి వీడ్కోలు

**మంచిర్యాల,ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పౌరసంబంధాల అధికారిగా బదిలీపై వెళ్ళిన యాట్ల సంపత్కుమార్ జిల్లాలో అందించిన సేవలు అభినందనీయం. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, వివిధ రకాల ప్రచార పద్ధతులలో ప్రజలకు చేరవేయడంలో జిల్లా ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఎన్నికల సమయంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తూ ఎన్నికల నిర్వహణలో కేటాయించిన విభాగం నుండి ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించడంలో విజయవంతం అయ్యారని పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలో బదిలీపై వెళుతున్న యాట్ల సంపత్కుమార్ను కార్యాలయ సిబ్బంది, వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి వీడ్కోలు పలికారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికుల సమ్మె

**ముధోల్, ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన ముధోల్ లోని తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం సమ్మె ను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతోందన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ లపై కేంద్రం ఎక్సైజ్ సుంఖం తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎస్ విస్తరించాలన్నారు. 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోండిబా, గౌతమ్, బధర్, శివాజీ, మసూద్, దిగంబర్, హైమద్, శంకర్, తదితరులున్నారు.



# ముధోల్ లో ఘనంగా రథసప్తమి వేడుకలు

**ముధోల్, ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల, అక్షర పాఠశాలలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సూర్య భగవానుని చిత్రపటానికి పూజలు నిర్వహించి జ్యోతిని వెలిగించారు. అనంతరం విద్యార్థులు సూర్య నమస్కారాలను చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ సూర్యుని గమనం ఏడు గుర్రములు పూన్చిన బంగారు రథం మీద సాగుతుందని వేదాలు తెలుపుతున్నాయని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు సూర్య నమస్కారాలు చేయాలని తెలిపారు. సూర్య నమస్కారాలతో ఆరోగ్యాన్ని సంతరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ అసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీమ్రావు దేశాయ్, సారథి రాజు, డైరెక్టర్ సుభాష్ పాటిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన

**ముధోల్, ఫిబ్రవరి16,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన బృందం పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్జాపూర్ ప్రధానోపాధ్యాయులు విద్యాధరరావు , గంగాధర్ సందర్శించారు. విద్యార్థుల ప్రాజెక్టు నోట్స్ లను ఇంటర్నల్ మార్కుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. పారదర్శకంగా మార్కులు ఇచ్చారా లేదా అని తెలుసుకొనుటకు విద్యార్థులకు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. సంతృప్తిని వ్యక్తం చేసి వెరిఫికేషన్ సర్టిఫికేట్ ను ప్రిన్సిపాల్ సాయినాథ్, ప్రధానాచార్యులు సారథి రాజు, సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్ కి అందించారు.



# శిశుమందిర్ పాఠశాలలో రథసప్తమి వేడుకలు

**భైంసా,ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పులే నగర్ పాఠశాలలో రథసప్తమి సందర్భంగా పాఠశాల విద్యార్థులు సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు బండేల దేవేందర్ మాట్లాడుతూ సూర్యనమస్కారాల ద్వారా శారీరక దారుఢ్యం మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంగ్లీష్ మీడియం అకాడమిక్ ఇంచార్జ్ సట్ల పోతన్న,పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గుజిరిగల్లి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**భైంసా,ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ గుజిరిగల్లి పాఠశాలలో రథసప్తమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు సూర్య నమస్కారాలు చేసి,సూర్యాష్టకం పఠించారు. మాఘశుద్ధ రథసప్తమి సందర్భంగా సూర్య భగవానునికి పూజలు,సూర్య నమస్కారాలు నిత్యమాచరిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని కార్యక్రమ వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్,సంకుల ప్రముఖ్ పురస్తు గోపాల కిషన్,పాఠశాల అధ్యక్షులు డి.శ్రీధర్,సమితి కార్యదర్శి నూకల సురేష్,పాఠశాల కార్యదర్శి బన్నెల్లి సుదర్శన్,పాఠశాల సహకార్యదర్శి పేండపు కాశీనాథ్,సమితి కోశాధికారి గుజ్జులవార్ లక్మణ్,పాఠశాల ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి: టీజీవీపీ

**నిర్మల్ ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే ఏర్పాటు చేయాలని కోరుతూ నిర్మల్ పట్టణంలో విద్యార్థులు భారీ ర్యాలీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం రైల్వే లైన్ ను త్వరగా పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు సాయి చరణ్, మిథున్ ఉన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నిర్మల్ ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు శుక్రవారం ఒక రోజు సమ్మె చేపట్టారు. బీఎస్ఎన్ఎల్ సంస్థ నష్టాల్లో ఉందని ప్రైవేట్ సంస్థలకు 4జీ, 5జీ అనుమతులు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. 2017 జనవరి 1 నుంచి మూడవ వేతన సవరణ అమలు చేయాలని, నూతన ప్రమోషన్ పాలసీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## రెచ్చగొట్టేల పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**నిర్మల్ ఫిబ్రవరి 16 సూర్య మేజర్ న్యూస్**



సోషల్ మీడియాలో రెచ్చగొట్టేల పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన, వాట్సప్ గ్రూపులలో ఫేక్ మెసేజెస్, వీడియోలు పెట్టిన గ్రూప్ అడ్మిన్ తో పాటు పోస్టు చేసిన వ్యక్తిపై ఐటి చట్టం ప్రకారం కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. సోషల్ మీడియాపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు.

## డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**నిర్మల్ ఫిబ్రవరి 16 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మెటర్నిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో ,శాంతి నికేతన్ మానసిక వికలాంగుల కేంద్రంలో శ్రీహరన్న అభిమానులు సందీప్ యాదవ్, సతీష్ కుమార్ లోస్ర,ధోనికేని నర్సయ్య (చిన్ను),నైనం రాకేష్, రాకేష్, గడ్డం నర్సారెడ్డి,కొండూరి రతన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాందేవపు చిన్ను, పూదరి అరవింద్, సందీప్ యాదవ్,భూరాజ్,కిసర్ కొంతం గణేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరన్నా అభిమానులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై కార్మికుల నిరసన

**పెంబి, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా కార్మికు సంఘాలు ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా పెంబి మండల కేంద్రంలో శుక్రవారం కార్మికులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రం రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు గోదూరి మల్లేష్,కార్యదర్శి గంగయ్య, కోశాధికారి లింగన్న, రాజన్న, ఆశా వర్కర్లు గంగామణి,లావణ్య, సువర్ణ, వినోద తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను చైతన్య పరచటమే సిఐటియు లక్ష్యం సిఐటియు నాయకులు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్.**

కార్మిక సంఘాలలో ఎంతమంది ఉన్నది ముఖ్యం కాదని, కార్మికులను చైతన్య పరుస్తూ, సమస్యలపై అవగాహన కల్పిస్తూ పోరాటాల వైపుకు తీసుకెళ్లడమే సిఐటియు లక్ష్యమని సిఐటియు నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం సిఐటియు తో పాటు జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన సమ్మెలో భాగస్వామ్యమైన సింగరేణి కార్మికులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు కార్మికులకు విప్లవ అభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్ ఇండియాలో సమ్మె నోటీసు కలిసి ఇచ్చిన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ సంఘాలు సింగరేణిలో మాత్రం కొన్ని సంఘాలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమంటూనే నిరసనలు తెలియజేస్తామని తోకముడ్చిన సంఘాలకు బుద్ధి చెప్పే విధంగా కార్మికులు చైతన్యవంతమై స్వచ్ఛందంగా ఇంటి వద్ద ఉండి సమ్మె చేసి బుద్ధి చెప్పారని వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా మంది బలం ఉన్నాయని అనుకుంటున్న పెద్ద సంఘాలు తమ వైఖరి మార్చుకుని కార్మికులను ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల చైతన్యవంతం చేయాలి కానీ సమ్మె విచ్చిన్నానికి పూనుకోకుండా యాజమాన్యానికి అనుకూలంగా ఉండవద్దని వారు హితవు పలికారు. ఇంకా కొందరు నాయకులు ఫోన్లు చేసి విధులకు రమ్మని పిలవడం ఏ విధంగా సరైందో ఆ కార్మిక సంఘం నాయకులు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు కార్మికులు అవగాహనతో పోరాటాలకు సిద్ధమవుతుంటే తొడగొట్టి తోక ముడిచిన విధంగా నిరసనలు తెలిపే సంఘాల ఇకనైనా కార్మికుల పక్షాన నిలబడి కొట్లాడాలని హితవు పలికారు. దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె చేస్తుంటే బొగ్గు గని కార్మికులుగా మా సంస్థ రక్షణకై భవిష్యత్తులోనూ పోరాడుతామనే విధంగా సమ్మె చేసిన కార్మికులందరికీ విప్లవాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీపీఆర్వో విష్ణువర్ధన్

**నిర్మల్ ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా విష్ణువర్ధన్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.అదిలాబాద్ డీపీఆర్వోగా విధులు నిర్వహిస్తూ నిర్మల్ కు బదిలీపై వచ్చిన ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన విష్ణువర్ధన్ ను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. పలువురు పాత్రికేయులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్యాతనపల్లి పురపాలక సంఘం నూతన కమిషనర్ గా ఎన్. మురళికృష్ణ బాధ్యతలు స్వీకరణ

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి పురపాలక సంఘం నూతన కమీషనర్ గా ఎన్. మురళికృష్ణ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన జి. వెంకట్ నారాయణ నిజామాబాద్ జిల్లా బోధన్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు, క్యాతనపల్లి మున్సిపల్ మేనేజర్ గా విధులు నిర్వహించిన కీర్తి నాగరాజ పదోన్నతిపై కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపల్ కమిషనర్ గా వెళ్లారు.

## వేమనపల్లి తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన రమేష్

**వేమనపల్లి,ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**

వేమనపల్లి తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన కే రమేష్ శుక్రవారంఎన్నికలలో బదిలీలలో భాగంగా బాధ్యతలు స్వీకరించారు.వేమనపల్లి లో పనిచేసిన తాసిల్దార్ సదానందం భీమారం కు బదిలీ పై వెళ్లగా జైపూర్ మండల్ తహశీల్దారుగా పనిచేసిన రమేష్ ను జిల్లా కలెక్టర్ వేమనపల్లి మండల తహశీల్దార్ గా నియమించారు.

## రామ జన్మభూమిలో 'బాయిజమ్మ' సాయిభోజన్

### - బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలో నిర్వహణ

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 16 సూర్య మేజర్ న్యూస్**

రథసప్తమి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకుల సహకారంతో రామజన్మభూమి అయిన అయోధ్యలో అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా అన్నార్తులు అయోధ్య రామ మందిర సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అయోధ్య.. అన్నదానం.. ఆనందకరం. యుగపురుషుడు శ్రీరాముడు జన్మనిచ్చిన నేలపై అన్నదానం చేయడం ఆనందకరంగా ఉందని వాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు అంతటి పవిత్ర స్థలంలో ఇంతటి పుణ్య కార్యక్రమం చేపట్టడం సుకృతంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు అనార్తుల కడుపు నింపే ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు ఇతర చాలా చోట్లకు విస్తరిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**అన్నార్తుల కడుపు నింపుదాం**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రివిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దుర్గం మారుతి, సేవకులు మీడియా సిబ్బంది,సేవకులు రౌతు సాయికుమార్ లగ్గామ దామోదర్ కొండగుర్ల అశోక్, బందయ్య, కామెర రాజేశ్వర్ గౌరీ సత్తయ్య,జాడి వెంకటి, కొండయ్య దాతలు, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## డిపిఆర్ఓ కు సన్మానం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

బదిలీపై వెళ్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డిపిఆర్ఓ కృష్ణమూర్తికు శుక్రవారం డిపిఆర్ఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా నుండి ఆసిఫాబాద్ డిపిఆర్ఓ గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు , జిల్లా కోశాధికారి ఆడప సతీష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ వినయ్ కుమార్ , జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి శ్రీనివాస్ , సాయి సూపర్ తదితరులు పాల్గొన్నారు.

